

ఉత్సాహంగా బేటీ బచావో - బేటీ పడావో

ప్రజాశక్తి - సామర్లకోట

స్థానిక బచ్చు ఫౌండేషన్ మునిసిపల్ హైస్కూల్ హెచ్‌ఎం తోటకూర సాయి రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సిడిపిఓ జి.ఉషారాణి పాల్గొని ప్రసంగించారు. గుడ్ టచ్ బాడ్ టచ్‌పై బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాల గురించి వివరించారు. స్థానిక అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యురాలు డాక్టర్ శ్రీ లక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు జంక్ ఫుడ్స్ కి దూరంగా వుండాలని , పౌష్టిక ఆహారం తీసుకొని, ఆరోగ్య అలవాట్లు కలిగి ఉండాలన్నారు. హెచ్ ఎం సాయి రామకష్ణ మాట్లాడుతూ బాల్య వివాహాలు అనర్థాలు గురించి చెబుతూ బాలికలు తమకు అంగీకారం కానీ అంశాలపై నో చెప్పడం నేర్చు కావాలన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్ చంద్ర కళ, ఏఎన్‌ఎం దైవకృప, ఆశా వర్కర్లు సత్య సుందరి, సూర్య ప్రభావతి, బి.వి.రత్నకుమారి, టీచర్లు కే.అరుణ, ఏ.ఎల్.వి.కుమారి, అంగన్‌వాడీ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్యాస్ ధరలు తగ్గించాలని ధర్నా



గ్యాస్ ధరలను తగ్గించాలంటూ ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - కాకినాడ

పెంచిన గ్యాస్, నిత్యవసర సరుకులు ధరలు తగ్గించాలని, పెట్రోల్, డీజిల్‌ను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలని, ధరల పెరుగుదల నియంత్రణకు ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలని, రైతుల పంటలకు మద్దతు ధర చట్టం చేయాలని సిపిఎం కాకినాడ నగర కమిటీ ఆధ్వర్యంలో కచేరీపేట 37వ సచివాలయం వద్ద ధర్నా నిర్వహించారు. సిపిఎం జిల్లా నాయకులు జి.బేబీరాణి, కె సత్తిరాజు, చెక్కల రాజ్ కుమార్, మలకా రమణా మాట్లాడుతూ 2014లో 385 రూపాయలు ఉన్న సబ్సిడీ గ్యాస్ సిలిండర్ ధర, మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.700 పెంచి రూ.1150 పెంచడం పేదలపై మరిన్ని భారాలు మోపడమేనని విమర్శించారు. మూడు రాష్ట్రాల ఎన్నికల సందర్భంగా ప్రజలు ఓటు వేసే అంతవరకు ఎదురుచూసి, ఓటు వేసిన తర్వాత ధరలు పెంచడం దుర్మార్గమన్నారు. అమెరికా ఆంక్షలను ఎదిరిస్తూ రష్యాతో చవక ఆయిల్ కొనుగోలుకు సిద్ధపడిన మోడీ ప్రభుత్వం, ఇరాన్ ప్రభుత్వం అత్యంత చవగ్గా భారతదేశానికి గ్యాస్ అందిస్తామని ముందుకు వస్తే ఎందుకు వెనకాడుతు న్నారని ప్రశ్నించారు. బడ్జెట్లో ధరల నియంత్రణకు ప్రత్యేక నిధిని కేటాయిం చాలని, రైతుల పంటలకు మద్దతు ధర లభించక 2021లో 1,60,000 మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. మరోవైపు వినియోగదారులు నిత్యవసర సరుకులు కొనలేక ఆర్థిక ఇబ్బందులు పాలవు తున్నారని, మోడీ ప్రభుత్వ విధానాలు మధ్యదళారులకే ఉపయోగ



పెద్దాపురంలో రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో ఖాళీ గ్యాస్ బండలతో ప్రదర్శన

పడుతున్నాని విమర్శించారు. తక్షణం పెట్రోల్, డీజిల్‌పై కేంద్ర, రాష్ట్ర పన్నులు తగ్గించుకుని జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఆహార సబ్సిడీలను, రైతుల ఎరువుల సబ్సిడీలను తగ్గిస్తూ మోడీ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం ధరలు పెరుగుదలకు కారణమవుతుందన్నారు. రాబోయే రోజుల్లో మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక, రైతాంగ వ్యతిరేక విధానాలకు బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధపడాలని పిలుపునిచ్చారు. ధర్నాలో సీపీఎం నాయకులు చంద్రమళ్ల పద్మ, నర్ల ఈశ్వరి, రాణి, ఎన్.సత్య, చంద్రరావు, వీరబాబు, మెడిశెట్టి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. **ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో :** కాకినాడ కలెక్టరేట్ వద్ద ధర్నా చౌక్ వద్ద పార్టీ జిల్లా కార్యదర్శి కె.కృష్ణ మోహన్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో అడపా రామకష్ణ, వి.కష్ణ మూర్తి, జి.నాగేశ్వరరావు, పి.వెంకట సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. **పెద్దాపురం** గ్యాస్ ధర పెంచడాన్ని నిరసిస్తూ శుక్రవారం పెద్దాపురం పట్టణ శివారులోని దమ్ము ఎటలో రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ఖాళీ గ్యాస్ బండలతో ప్రదర్శన నిర్వ హించారు. కార్యక్రమంలో రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు, మడికి సత్యం, దేశెట్టి సురేష్‌లు, వీరబాబు, శివాజీ, ముసలి బాబు,నారాయణ,రాజు తదితరులు పాల్గొన్నారు.



కాకినాడ ధర్నా చౌక్ వద్ద నిరసన తెలుపుతున్న ఆమ్ ఆద్మీ సభ్యులు



బీసీ హాస్టల్ విద్యార్థులతో బైజుస్ ట్యాబులు వర్క్ బుక్‌లను పరిశీలిస్తున్న ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్

నాణ్యమైన విద్య అందించాలి

- ఉపాధ్యాయులపై విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ ఆగ్రహం

ప్రజాశక్తి - పెద్దాపురం

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక అమలు చేస్తున్న విద్యా విధానాన్ని పూర్తిస్థాయిలో విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించడానికి కృషి చేయాలని విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ ఉపాధ్యాయులను ఆదేశించారు. పెద్దాపురం మండలం చంద్రమాంపల్లి జడ్‌పి ఉన్నత పాఠశాలను శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులను ప్రశ్నలు వేసి వారి పుస్తకాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించక పోవడం వల్లనే విద్యార్థులు చిన్న చిన్న ప్రశ్నలకు కూడా సమాధానం చెప్పలేక పోతు న్నారని ఆయన విద్యాశాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు పట్టించుకోకపోవడం వల్లనే క విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతింటుందన్నారు. వారంలో ఒకరోజు పాఠశాలలను ఆకస్మిక తనిఖీలు చేయాలని ఎంఇఓను ఆదేశించారు.

- నాడు నేడు పనులు పూర్తి చేయాలి

సామర్లకోట నాడు-నేడు రెండో విడత పనులు త్వరితగతిన పూర్తి చేయాలని విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ ఆదేశించారు.శుక్రవారం సామర్ల కోట ప్రభుత్వ జూనియర్ కళాశాలను, బిసి బాలికల వసతి గృహాన్ని ప్రవీణ్ ప్రకాష్ ఆకస్మికంగా తనిఖీ చేసి, నాడు నేడు పనులను పరిశీలించారు. కళాశాలకు నాడు నేడు పథకంలో రూ.కోటి 5 లక్షలు మంజూరు కాగా వాటిలో టాయిలెట్స్‌కు 19.79 లక్షలు మంజూరయ్యాయి. రూ.15.89 లక్షలతో పనులు చేపట్టారు. అక్కడ టాయిలెట్‌లను పరిశీలించి, అక్కడే బోరు ఏర్పాటు పనులను చూసి మున్సిపల్ వాటర్ ఉండగా ఎందుకు బోరు తవ్వుతున్నారని ఇంజనీరింగ్ అధికారులను ప్రవీణ్ ప్రకాష్ ప్రశ్నించారు. మిగి లిన పనులు వెంటనే పూర్తి చేయాలని, అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని అధికారులను హెచ్చరించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ బీసీ బాలికల వసతిగృహాన్ని తనిఖీ చేసి, ఎనిమిదో తరగతి విద్యార్థులను బయటికి రప్పించి బైజుస్ ట్యాబులు వర్క్ బుక్‌లను పరిశీలించారు. వర్క్ బుక్కులు జడ్‌పి బాలికల పాఠశాలలో ఉంచామని బాలికల సమాధానం చెప్పడంపై ఇన్చార్జి వార్డెన్ జయసుందరి, బీసీ హాస్టల్ కాకినాడ డివిజన్ అధికారి ప్రసాదులపై ప్రవీణ్ ప్రకాష్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ పిల్లల పట్ల బాధ్యతగా మెలగాలని సూచించారు. హాస్టల్లో వసతిగృహం అసిస్టెంట్ డైరెక్టర్ ఇచ్చిన వివరణపై అసంతప్తి వ్యక్తం చేశారు. జడ్‌పి బాలికల పాఠశాలను తనిఖీ చేయాలని జెడి నాగమణిని ఆదేశించారు. ఆయన వెంట ఆర్‌జెడి నాగమణి, ఉభయగోదావరి జిల్లాల విద్యాశాఖ అధికారులు అన్నపూర్ణ, అబ్రహం, ఉపవిద్య శాఖ అధికారులు డి.దాని యల్ రాజు, దాట్ల సుభద్ర, ఇంజ నీరింగ్ డిఇ నటరాజు, ఇంజనీర్ పి వెంకటే శ్వరరావు, ఇంటర్‌బోర్డు డిడిఓ జివికె.నూకరాజు, ఎంఈఓలు సిహెచ్‌వి సత్య నారాయణ, వై శివరామ కృష్ణయ్య ప్రిన్సిపాల్ శ్రీరామమూర్తి ఉన్నారు.

రేషన్ పూర్తి స్థాయిలో అందించాలి

ప్రజాశక్తి - గండేపల్లి

క్షేత్రస్థాయి తనిఖీల్లో భాగంగా కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ శుక్రవారం గండేపల్లి మండలంలో పర్యటించారు. నీలాద్రిరావు పేట గండేపల్లి గ్రామంలోని చౌక ధరల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్ (ఎండీయూ) ద్వారా లబ్ధిదారులకు సరుకులు అందజే స్తున్న తీరును, రైస్ బస్తాలను తనిఖీ చేశారు. ఇళ్లవద్దకే సరుకులు అందించేలా క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది చర్యలు తీసుకో వాలని ఆదేశించారు. కార్యక్రమంలో తహాశీల్దార్ చిన్నారావు, విఆర్‌ఓలు పాల్గొన్నారు.



రేషన్ దుకాణాన్ని పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్

ప్రభుత్వాస్పత్రి సేవలు సద్వినియోగం చేసుకోవాలి


ప్రజాశక్తి - పెదపూడి

ప్రభుత్వ ఆస్పత్రి నుంచి అందిస్తున్న వైద్య సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంఎల్ఎ డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. పెదపూడిలో సూపరింటెండెంట్ పి.సుజాత అధ్యక్షతన శుక్రవారం సామాజిక ఆరోగ్యకేంద్రం అభివృద్ధికమిటీ సమావేశం నిర్వహించారు. ఎంఎల్ఎ డాక్టర్ సూర్యనారాయణరెడ్డి ఆస్పత్రి ఆధునికీకరణ పనులు, పలు రికార్డులు పరిశీ లించారు. ఆస్పత్రిలో 8 మంది వివిధ రకాల వైద్య నిపుణులు వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. రూ.6కోట్లతో నిర్మిస్తున్న ఆస్పత్రి ఆధునికీకరణ పనులు పూర్తి చేసి. వినియోగంలోకి తీసుకో స్తామన్నారు. ఆస్పత్రిలో రోగులకు అందించే ఆహారం సరఫరా సక్రమంగా నిర్వహించడానికి అన్ని చర్యలు



ఆస్పత్రి రికార్డులు పరిశీలిస్తున్న ఎంఎల్ సూర్యనారాయణరెడ్డి

చేపట్టామన్నారు. ఆస్పత్రి అభివృద్ధికి దాతలు సహ కారం అవసరమన్నారు. అభివృద్ధి కమిటీ సభ్యులు కోరా బాబి, కాకర సాయిబాబు, ఎంపిడిఓ పి.విజయభాస్కర్, మండల సర్పంచుల సమాఖ్య అధ్యక్షుడు కోసూరి వాసు తదితరులు ఆస్పరతి డాక్టర్లు పాల్గొన్నారు.



ఆప్కో చైర్మన్ చిరంజీవిని సన్మానిస్తున్న సింహాచలం, చేనేత నాయకులు

చేనేత సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

ప్రజాశక్తి - పెదపూడి

చేనేత సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రభుత్వం పెద్దపీట వేసి కృషి చేస్తున్నారని రాష్ట్ర ఆప్కో చైర్మన్, రాష్ట్ర వైఎస్సార్ సీపీ చేనేత విభాగం అధ్యక్షుడు గంజి చిరంజీవి అన్నారు. పెదపూడిలో ఆయన గురువారం రాత్రి పద్మశాలీల సమావేశం నిర్వహించారు. ఆయనకు జిల్లా పద్మశాలీల సంఘం యువజన విభాగం అధ్యక్షుడు, వైఎస్సార్ సీపీ మండల బీసీ సెల్ కన్వీనర్ పప్పు సింహాచలం ఆధ్వర్యంలో భారీ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ పద్మశాలీల అభివద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. అనంతరం ఆయనకు పప్పు సింహాచలం శాలువ కప్పి, గజమాలవేసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అమ్మిన పాపా రాయుడు, వైఎస్సార్ సీపీ నాయకులు, పద్మశాలీల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

మే నెలాఖరుకు పూడికతీత పనుల పూర్తి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ నగరంలోని అన్ని డ్రైనేజీల్లోనూ మే చివరి నాటికి పూడికతీత పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ ఎ సి) సిహెచ్ నాగ నరసింహారావు చెప్పారు. శుక్రవారం ఆయన 13 వ సర్కిల్ పరిధిలోని 40వ డివిజన్ రామారావుపేట ప్రాంతంలో జరుగుతున్న డి-సిల్టేషన్ పనులను పరిశీలించారు. అందుబాటులో ఉన్న టిఎంఎక్స్-20 మిషన్లు రెండు, నాలుగు ట్రాక్టర్లను వినియోగించి డ్రెయినేజీలపై ఉన్న మ్యాన్ హెూల్స్ ను తొలగించి పనులు చేపట్టామన్నారు.. నగరంలోని 14 శానిటరీ సర్కిళ్లలోనూ వర్షాలు పడే లోపు మే చివరి నాటికి పూడికతీత పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పెద్ద మిషన్లు అవసరమైన చోట్ల ఇంజనీరింగ్ విభాగం సహకారంతో పనులు చేపడతామన్నారు. యంత్రాలు వెళ్లలేని ప్రాంతాలలో కార్మికులను ఉపయోగించి నేరుగా డి -సిల్టేషన్ పనులు చేయిస్తామన్నారు. నూరు శాతం ఈ పనులు పూర్తయితే వచ్చే వర్షాకాలంలో నీటి పారుదలకు ఎటువంటి ఆటంకం లేకుండా ఉంటుందన్నారు. ఆయన వెంట నగరపాలక సంస్థ ఆరోగ్య అధికారి డాక్టర్ పథ్వీ చరణ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్



డ్రెయిన్ పనులు పరిశీలిస్తున్న కమిషనర్ నాగ నరసింహారావు

సత్తెప్ప నాయుడు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

మెరుగైన పారిశుధ్య నిర్వహణకు ప్రణాళిక

జిల్లా కేంద్రం కాకినాడలో పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగు పర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ఏసీ) పీహెచ్ నాగనరసింహారావు చెప్పారు. శుక్రవారం ఆయన ఎంహెచ్‌వో డాక్టర్ ఫధ్వీచరణ్‌తో కలిసి శానిటరీ సూపర్‌వైజర్లు, ఇన్‌స్పెక్టర్లతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఇంటింటికి చెత్త సేకరణ, తడిపొడి చెత్త సేకరణ,హూపర్ టిప్పర్ వాహనాల నిర్వహణ, రోడ్ స్వీపింగ్, దోమల నియంత్రణ, యూజర్‌చార్జీలు, తదితర అంశాలపై సమీక్షించారు. పారిశుధ్య కార్మికులు ఏ సమయంలో ఎక్కడ విధులు న్విహించాలి, ఏరోజున ఎక్కడ విధుల్లో పనిచేయాలనే అంశాలపై ఆయన చర్చించారు. ఆదివారం కూడా చెత్త సేకరణ జరిగేందుకు తీసుకోవలసిన చర్యలపై సూచనలు శానిటరీ ఇన్‌స్పెక్టర్లకు సూచనలు ఇచ్చామన్నారు. వారం రోజుల్లో ఇవన్నీ పూర్తిస్థాయిలో అమలులోకి వచ్చి పారిశుధ్య నిర్వహణలో మార్పు కనిపించేలా చూడాలని ఆదేశించారు. ఈ క్రమంలో నిరంతర పర్యవేక్షణ చేస్తామని, ఆకస్మిక తనిఖీలు కూడా నిర్వహిస్తామన్నారు. పారిశుధ్య నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం కనిపిం చినా, లోపాలు గుర్తించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విష యంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు మరింత ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని ఆదేశించారు. సమావేశంలో శానిటరీ సూపర్ వైజర్లు జిలానీ, రాంబాబు, ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.



తాళ్లూరు వెంకటేశ్వరస్వామి కోనేరులో స్నానాలుచేస్తున్న యాత్రికులు

కన్నుల పండువగా తాళ్లూరి తీర్థం

ప్రజాశక్తి - గండేపల్లి

మండలం తాళ్లూరు వెంకటేశ్వర స్వామి, జీయన్న స్వామి తీర్థ మహెూత్సవం శుక్రవారం కన్నుల పండువగా జరిగింది. జగ్గంపేట ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ ఉత్సవాల్లో పాల్గొన్నారు. అధిక సంఖ్యలో యాత్రికులు రావడంతో సరైన సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యామని పలువురు ఆరోపించారు. జగ్గంపేట బి సూర్య అప్పారావు పర్యవేక్షణలో గండేపల్లి ఎస్ఐ వై గణేష్ కుమార్, జగ్గంపేట ఎస్ఐ విద్యాసాగర్, కిర్లంపూడి ఎస్ఐ రఘునాథరావు, సిబ్బంది ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ట్రాఫిక్ మళ్లించి బందోబస్తు నిర్వహించారు. మండల అధ్యక్షులు చిలకల దొరబాబు, మండల పార్టీ అధ్యక్షులు కందుల చిట్టిబాబు, జాస్తి వసంతం వీరబాబు పాల్గొన్నారు.

వన్యప్రాణులను సంరక్షించాలి

ప్రజాశక్తి - తాళ్లరేవు

వన్యప్రాణులను సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని అటవీ శాఖ కోరంగి రేంజర్ ఎస్.ఎస్.ఆర్.వరప్రసాద్ అన్నారు. ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం సందర్భంగా చొల్లంగి మడ అడవుల్లో విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. పర్యావరణవేత్త కె.మృత్యుంజయరావు, ఐ.బి.సి.ఎన్. స్టేట్ కో-ఆర్డినేటర్ కొండయ్య, చొల్లంగి గురుకుల పాఠ శాల ప్రిన్సిపల్ పద్మావతి, ఫారెస్ట్ సిబ్బంది ఎం.నాగార్జున, ఎస్ వీరభద్రరావు, మహేష్,వర లక్ష్మి పాల్గొన్నారు.

బాలయోగికి ఘన నివాళి


ప్రజాశక్తి - కార్పొరేషన్

లోక్ సభ మాజీ స్పీకర్ జి.యం.సి బాలయోగి 21 వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం జగన్నాథపురం బాలయోగి సెంటర్‌లో బాలయోగి విగ్రహానికి కాకినాడ సిటీ మాజీ ఎంఎల్ఎ వనమాడి కొండబాబు నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, సీకోటి అప్పలకొండ, పలివెల రవి తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. **తాళ్ళరేవు** అంబేద్కర్ భవన ప్రాంగణంలో, సుంకరపాలెంలో బాలయోగి విగ్రహానికి తాళ్ళరేవు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వహక కార్యదర్శి ధూళిపూడి వెంకటరమణ (బాబి), తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ మోపూరి వెంకటేశ్వరరావు ,రాష్ట్ర తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు పొన్నమండ రామలక్ష్మి, టేకుమూడి లక్ష్మణరావు, మందాల గంగ సూర్యనారాయణ, వాడ్రేవు వీరబాబు, పెసంగి ఈశ్వరరావు, వుంగరాల వెంకటేశ్వరరావు, జక్కల ప్రసాద్ బాబు, మోర్త భైరవమూర్తి, వాసంశెట్టి శ్రీనివాస్, కట్టా త్రిమూర్తులు, పెసింగి ఈశ్వరరావు, పులప కూర అప్పారావు, మేడిశెట్టి సత్తిబాబు, వరదరాజు, గంజా సూరిబాబు పాల్గొన్నారు.



కాకినాడ జగన్నాథపురం బాలయోగి విగ్రహం వద్దని వాళ్ళ అర్పిస్తున్న టిడిపి నాయకులు

కార్టూ'నిజం'



తూతూ మంత్రంగా మండల సమావేశం

ప్రజాశక్తి- రౌతులపూడి

మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం శుక్రవారం ఎంపిపి గంటి మల్ల రాజ్యలక్ష్మి అధ్యక్షతన ఎంపిడిఒ గోవిందు ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. వ్యవసాయ శాఖ అభివృద్ధి పనులపై ఎఇఒ గోపీనాథ్ ప్రభుత్వం రైతులకు అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. అనంతరం విద్యాశాఖపై ఎంఇఒ ఎస్‌వి నాయుడు ప్రసంగిస్తుండగా ఎస్ అగ్రహారం జడ్‌పి ఉన్నత పాఠశాల అదనపు గదులు మంజూరు అయినప్పటికీ పనుల ప్రారంభించలేదని సమావేశం దృష్టికి తీసుకురాగా ప్రభుత్వం వద్ద నిధులు లేవని మంజూరైన పనులు తొలగించారని తెలిపారు. అనంతరం ఆర్డబ్ల్యూఎస్ ఏఇ గౌతమ్ కుమార్ మండల వ్యాప్తంగా 22 పనులకు సుమారు రూ.6 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రభుత్వం ఇంకా టెండర్లకు పిలువలేదని తెలిపారు. రానున్న వేసవికాలంలో గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా జడ్‌పిటిసి గొల్లు లక్ష్మణ మూర్తి, ఎంపీపీ గంటి మల్ల రాజ్యలక్ష్మి, ఏఈ గౌతమ్ కుమార్‌ను ఆదేశించారు పలు శాఖల సమీక్ష జరుగుతుండగా పలువురు సర్పంచులు. ఎంపీటీసీ సభ్యులు సమీక్ష పూర్తయిన అధికారులు సమావేశం నుంచి బయటకు వెళ్లిపోవడంతో సమావేశ మందిరం ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందువల్ల మండల సమావేశం తూతూ మంత్రంగానే ముగిసింది. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సూరెడ్డి తిరుమలరాయలు డిటి సత్యనారాయణ ఎఇ ఎ.ప్రసాద్ పాల్గొన్నారు.



మంలడ సమావేశంలో సభ్యులు లేక ఖాళీగా ఉన్న కుర్చీలు

వేసవి తాగునీటి ఎద్దడిపై అప్రమత్తం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండల పరిధిలో ఉన్న అన్ని గ్రామాల్లో వేసవిలో మంచి నీటి ఎద్దడి ఏర్పడ కుండా పంచాయతీల కార్యదర్శిలందరూ అప్రమత్తంగా ఉండాలని ఎంపిడిఒ కె హిమ మహేశ్వరి సూచించారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీల కార్యదర్శులతో ఏర్పాటు చేసిన మండల స్థాయి సమావేశంలో ఆమె మాట్లాడుతూ విద్యుత్ కోతలు ఉన్నప్పుడు విద్యుత్ శాఖ అధికారులు ప్రతి పంచాయతీకి ముందుగా సమాచారం ఇవ్వాలన్నారు. దీనివల్ల కరెంటు ఉన్న సమయంలో బోర్లు వినియోగించేం దుకు అవకాశం ఉంటుందన్నారు. మంచి నీటి సరఫరా బోర్లు, స్పాట్ డెలివరీ ట్యాంకులు, కుళాయిలు పరిశీలించి మరమ్మతులు ఉంటే మండల అధికారులకు తెలియజేయాలన్నారు. మంచినీటి సరఫరాకు ఇబ్బందులు ఏర్పడకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కార్యదర్శులను ఆదేశించారు. సమావేశంలో కార్యాలయం ఏవో వి శ్రీనివాస్, పంచాయతీల కార్యదర్శులు శ్రీదేవి, నిర్మలాదేవి, ధర్మరాజు, దొరబాబు, శ్రీనివాసరావు, భారతి, మూర్తి, బంగారు రాజు,రమణ,ఫణి కుమార్, పద్మరాజు, బషీరుద్దీన్, కళావతి, సుభాని, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. **సామర్లకోట రూరల్** మండల పరిధిలో ఉన్న అన్ని గ్రామాల్లో వేసవిలో మంచి నీటి ఎద్దడి ఏర్పడకుండా పంచాయతీల కార్యదర్శులు తాగునీటి సరఫరాపై దృష్టిపెట్టాలని సామర్లకోట ఎంపిడిఒ డి శ్రీ లలిత ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీల కార్యదర్శుల తో ఏర్పాటు చేసిన మండల స్థాయి సమావేశంలో ఆమె మాట్లాడుతూ విద్యుత్ శాఖ అధికారులు కోత సమయంలో సమాచారం తెలియజేస్తే నీటిని నిల్వ చేసుకునే ప్రజలు ఏర్పాటుచేసుకుంటారని, మంచినీటి సరఫరాకు ఇబ్బందులు ఏర్పడ కుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కార్యదర్శులకు ఆదేశించారు. సమావేశంలో ఎంపిడిఒ కార్యాలయం ఎఒ వి.వీర సాయిబాబు, మండల ఇంజనీరు మణిమాల, ఆర్ డబ్ల్యూఎస్ ఎ.ఇ పద్మ రూప, గ్రామ పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.



సకల కళా సమాఖ్య నూతన కార్యవర్గం

సకల కళా సమాఖ్య ఏర్పాటు

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోటలో1987లో ఏర్పాటయిన సకల కళా సమాఖ్య అప్పటి నాయకులు గతించిపోయారు. తిరిగి సమాఖ్యను పునరుద్ధరిస్తూ స్థానిక లయన్స్ క్లబ్ భవనంలో శుక్రవారం సమాఖ్య నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. నూతన కార్యవర్గ అధ్యక్షులుగా బడుగు సీతారామరాజు (బాబి), గౌరవ అధ్యక్షులుగా రాష్ట్ర కార్మిక సంఘ నాయకులు వైసిపి సీనియర్ నాయకులు దవులూరి సుబ్బారావు, గౌరవ సలహాదారులుగా సినీ దర్శకులు కెబి. ఆనంద్, ఉపాధ్యక్షులుగా కేతినీడి శ్రీనివాసరావు, మార్ని రాంబాబు, కార్యదర్శిగా మదర్ థెరిస్సా వాలంటరీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు డి.రాజు మాస్టారు, కోశాధికారిగా అంతర్జాతీయ నృత్యకారులు అలమండ ప్రసాద్, సహాయ కార్యదర్శులుగా సెపెని సురేష్, బొడ్డు రామారావు, న్యాయ సలహాదారులు గా కొర్లమండ వీరభద్రరావులు ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా కాపుగంటి పైడిరత్నం, గంధం రామకష్ణ, గిడుతూరి శ్రీనివాసరావు, ఆకుల సూర్యనారాయణ (పెదబాబు), పోలిశెట్టి రాజేష్, మాగాపు గోపి, పద్మప్రియ, కొండ, కర్రి బాబురావు, కొర్లమండ కొండల రావు, కురుకూరి సోమేశ్వరావులు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఇంకా పట్టణ పరిధిలోని వివిధ రంగాల కళాకారులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-గోకవరం

గోకవరంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. వివరాలు ఇవి.. రాజమహేంద్రవరానికి చెందిన లేగా దుర్గాప్రసాద్(34) గురువారం రాత్రి రాజమహేంద్రవరం నుంచి తన అత్తగారి ఇంటికి గోకవరం వస్తున్నాడు. మార్గమధ్యలో బావాజీపేట వద్ద గల హెచ్‌పిసిఎల్ బంకు సమీపంలో బైకు అదుపుతప్పి ఒక మట్టి గుట్టకు గుద్దుకుని దుర్గాప్రసాద్ తలకు తీవ్ర గాయాలయి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారన్నారు. గోకవరం ఎఎస్ఐ శ్రీనివాస్ రావు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఇంటి పనిలో చేరి.. బంగారం చోరీ

ప్రజాశక్తి-నిడదవోలు

ఇంటి పనిలో చేరిన మహిళ 13 కాసుల బంగారు వస్తువులు చోరీ చేసిన ఘటన నిడదవోలులో గురువారం చోటుచేసుకుంది. నిడదవోలు ఎస్ఐ పి.నాగరాజు తెలిపిన వివరాలివి.. నిడదవోలు శాంతినగర్‌లో కుమారుడు సిహెచ్.శ్రీనివాస్ తో కలిసి నిడదవోలు కరూర్ వైశ్య బ్యాంక్ వెనుక జయలక్ష్మి నివసిస్తున్నారు. గురువారం ఉదయం కొవ్వూరు యస్‌బిఐలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించేందుకు శ్రీనివాస్ వెళ్లారు. అనంతరం పని చేస్తానంటూ వచ్చిన గుర్తు తెలియని మహిళను జయలక్ష్మి ఇంటిపనిలో పెట్టుకుంది. సాయంత్రం వరకు పని చేసిన మహిళ మొదటిగా మత్తు మందు కలిపిన జ్యూస్‌ను జయలక్ష్మి కి ఇవ్వగా ఆమె తాగింది. అయితే మత్తు సరిగా ఎక్కక పోవడంతో రెండోసారి మత్తుమందు కలిపిన తాగునీరు జయలక్ష్మికి తాగించింది. అనంంతరం ఆమె మత్తులోకి జారుకుంది. అనంతరం పనిచేయడానికి వచ్చిన మహిళ 13 కాసుల జయలక్ష్మి మెడలోని రెండు పేటల బంగారు గొలుసు, రెండు బంగారు గాజులు దొంగలించుకుని పారి పోయిందని ఎస్ఐ శుక్రవారం తెలిపారు. కుమారుడు సిహెచ్. శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు నిడదవోలు ఎస్ఐ కేసు నమోదుచేశారు.

బాలిక అదృశ్యంపై కేసు

ప్రజాశక్తి-గోపాలపురం

మండలంలోని గుడిగూడెం గ్రామానికి చెందిన బాలిక అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు శుక్రవారం ఎస్ఐ కె.రామకష్ణ తెలిపారు. ఈనెల 2న గుడిగూడెం గ్రామానికి చెందిన భార్యాభర్తలు ఇద్దరూ హాస్పిటల్ కి వెళ్లి తిరిగి వచ్చారు. ఈ సమయానికి టెన్త్ చదివి ఇంటి వద్దనే ఉంటున్న బాలిక రెండవ తేదీ ఉదయం నుంచి కనిపించడం లేదు. ఘటనపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

పేకాట స్థావరంపై దాడి

ప్రజాశక్తి-నల్లజర్ల

తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల మండలం అనంతపల్లి గ్రామ శివారు పొలాల్లో గురువారం రాత్రి పేకాట స్థావరం పై పోలీసులకు అందిన సమాచారంలో దాడి చేశారు. ఈ దాడిలో పదిమందిని అదుపులోకి తీసుకొని వారి నుంచి, రూ.75 వేలు స్వాధీనం చేసుకున్నట్లు నల్లజర్ల సిఐ లక్ష్మణ్ రెడ్డి తెలిపారు.

చోరి కేసుల్లో వ్యక్తికి జైలు, జరిమానా

ప్రజాశక్తి-మండపేట

మోటర్ సైకిల్, టివి, నగదు చోరీల కేసుల్లో వ్యక్తికి 6 నెలలు జైలు శిక్ష, రూ.2వేల జరిమానా విధించినట్లు పట్టణ పోలీసులు తెలిపారు. 2022 ఏడాదిలో స్థానిక విజయలక్ష్మి నగర్‌లోని బి.ఫిట్‌జిమ్, గాంధీనగర్‌లో మోటర్ సైకిల్, టివి, నగదు చోరీ కావడంతో భాదితులు పట్టణ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. రెండు వేర్వేరు కేసులు నమోదు చేసిన ఎస్ఐ ఎం.అశోక్ పట్టణంలోని శ్రీనగర్‌కు చెందిన రాయుడు దుర్గారావును అదుపులోనికి వస్తువులను రికవరీ చేసి నిందితునిడిని కోర్టులో హాజరుపరచగా ఎపిపి వి.శ్రీరాములు వాదించగా, ఆలమూరు జెఎఫ్‌సిఎం మెజిస్ట్రేట్ డాక్టర్ కె.దీప దైవకప శుక్రవారం నిందితునికి రెండు కేసుల్లో 3 నెలలు, రూ.1000 చొప్పున 6 నెలల జైలు శిక్ష, రూ.2వేల జరిమానా విధించినట్లు ఎస్ఐ అశోక్ తెలిపారు.

మద్యం విక్రయిస్తున్న ఇద్దరి అరెస్టు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

లిక్కర్ క్వాటర్ బాటిల్స్ అక్రమంగా కలిగి ఉండి, వాటిని అధిక ధరలకు అమ్ముటకు ప్రయత్నిస్తున్నారనే సమాచారం మేరకు శుక్రవారం కాకినాడ టూ టౌన్ లాండ్ ఆర్డర్ పోలీసులు కాకినాడ విముక్తి కాలనీకి చెందిన విశ్వాల కిషోర్, విశ్వాల అవినాష్‌లను అదుపులోకి తీసుకుని, ఎనిమిది బాటిళ్లు స్వాధీనం చేసుకుని వీరిద్దరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వీరిద్దరిపై గతంలో గంజాయి అమ్మకం, ఇతర కేసులు ఉన్నట్టు పోలీసులు తెలిపారు. వీరికి 14 రోజుల పాటు కాకినాడ ఎక్సైజ్ కోర్టు రిమాండ్ విధించింది.

రెండు తాటాకిళ్లు దగ్ధం

- రూ.మూడు లక్షల ఆస్తి నష్టం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ప్రతిపాడు మండలం బురద కోట గిరిజన గ్రామంలో శుక్రవారం తెల్లవారు జామున సంభవించిన అగ్ని ప్రమాదంలో రెండు తాటాకిళ్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. బాధితులు ముర్ల సత్యవతి, మాడెం కష్ట తెలిపిన వివరాల ప్రకారం ప్రమాదం తెల్లవారుజామున సంభవించడంతో ఇంట్లోని సామగ్రి ఎక్కడదిక్కడ వదిలి ప్రాణ భయంతో పరుగులు తీశామన్నారు. సుమారు మూడు లక్షలు మేర ఆస్తి నష్టం సంభవించింది అని తెలిపారు. నిలువ నీడ లేకుండా రెండు కుటుంబాలు కట్టుబట్టలతో మిగిలాయి. అగ్ని ప్రమాద బాధితుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని గిరిజన సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

జెఎన్‌టియుకె చెస్ టీమ్‌కు దిలీప్

ప్రజాశక్తి - గండేపల్లి



నాగ దిలీప్

సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో ఇఇఇ థర్డ్ ఇయర్ విద్యార్థి జి.నాగ దిలీప్ జె.ఎన్.టి.యు.కె చెస్ టీమ్‌కు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. చెన్నై ఎస్.ఆర్.ఎం. యూనివర్సిటీలో ఈ నెల 10 నుండి 13 వరకు జరగనున్న సౌత్ జోన్ కాంపిటీషన్‌లో జె.ఎన్.టి.యు.కె తరపున దిలీప్ ఆడనున్నట్లు తెలిపారు. నాగదిలీప్‌కు ఆదిత్య విద్యా సంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ ఎన్. సతీష్ రెడ్డి అభినందించి దిలీప్‌కు రూ.5000 బహుమతి అందించారు. ప్రిన్సిపాల్ ఎం. శ్రీనివాస్ రెడ్డి, పిజికల్ డైరెక్టర్. సి.హెచ్. మురళీ మోహన్ దిలీప్‌ను అభినందించారు.

యానాం వార్తలు

'రుంగ్ట' చర్చలు సఫలం

- సిఐటియు ఆధ్వర్యంలో కార్మికుల సమస్యల పరిష్కారం

ప్రజాశక్తి - యానాం



రుంగ్ట ఇరిగేషన్ లిమిటెడ్ యాజమాన్యంతో కార్మికులు

యానాం నియోజక వర్గ అడవి పొలంలో రుంగ్ట ఇరిగేషన్ లిమిటెడ్‌లో పని చేస్తున్న కార్మికుల సమస్యలపై సిఐటియు జిల్లా కార్యదర్శి జి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో మూడు నెలలుగా కొనసాగుతున్న పోరాటంలో కార్మికులు విజయం సాధించారు. ఈ మేరకు యానాం అసిస్టెంట్ లేబర్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన జాయింట్ మీటింగ్‌లో నాలుగు గంటల పాటు జరిగిన చర్చలలో భాగంగా యాజమాన్యం కార్మికుల మధ్య చర్చలు సఫలీకతమయ్యాయి. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ కార్మికులకు ఇంక్రిమెంట్లు 9 శాతం నుండి 28 శాతానికి, బోనస్‌లు 8.33 నుండి 12 శాతం పెంచడం జరిగిందన్నారు. కార్మికులకు కావలసిన సదుపా యాలు ఏర్పాటు చేయడానికి యాజమాన్యం ఒప్పుకుందన్నారు. వీటన్నిటికీ సంబంధించి అసిస్టెంట్ లేబర్ ఇన్‌స్పెక్టర్ డి దయానితి సమక్షంలో ఇటు యాజమాన్యానికి అటు కార్మికులకు మేలు జరిగేలా ఒప్పంద పత్రాలు రాసుకున్నట్టు తెలిపారు. కార్మికులు ఐక్యతగా పోరాడాలని పోరాడితే కచ్చితంగా విజయం సాధిస్తామని ఈ సందర్భంగా కార్మికులకు దుర్గాప్రసాద్ పిలుపునిచ్చారు. సూర్యనారాయణ, నాగేశ్వరరావు, మధుబాబు, దాసు, రాజశేఖర్, సోమరాజు,శ్రీను, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బాలయోగికి ఘన నివాళి



బాలియోగి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు

జిఎంసి బాలయోగి వర్ధంతి సందర్భంగా యానాం సమాచార శాఖ ఆధ్వర్యంలో స్థానిక మినీ సివిల్ స్టేషన్ సమీపంలో జిఎంసి బాలయోగి విగ్రహానికి ఆర్ఎఒ మునిస్వామి మున్సిపల్ కమిషనర్ ఖండవల్లి రామకృష్ణ, ఎస్‌పి రఘునాయి గమ్, ఎస్ఐ శేరు నూకరాజు, రేకాడి నాగేశ్వర రావు పూల మాలలతో నివాళు లర్పించారు.

ప్రభుత్వ తీరుతో ఎంఎల్ఎ హక్కులకు భంగం

- అన్నాడిఎంకె మాజీ ఎంఎల్ఎ మణికందన్

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి సీఎం ఇచ్చిన నామినేటెడ్ పదవిని పెట్టుకుని యానాం నియోజక వర్గం నుంచి ఎన్నికైన శాసనసభ్యుడిని మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు వేధించడం తగదని, ఎంఎల్ఎ హక్కులకు భంగం కలిగించేల ప్రభుత్వం వ్యవహరిస్తోందని శుక్రవారం పుదుచ్చేరి అన్నాడిఎంకె డిప్యూటీ సెక్రటరీ వైయాపురి మణికందన్ ఒక ప్రకటనలో విమర్శించారు. యానాం నియోజక వర్గంలో ఎంఎల్‌గా పోటీచేసి ఓడిపోయారని ప్రజాతీర్పును ఆయన మనస్ఫూర్తిగా అంగీకరించడం లేదన్నారు. మల్లాడికి ఢీల్లీ ప్రత్యేకప్రతినిధిగా పదవిని కట్టబెడితే ఎన్నిసార్లు ఢీల్లీ వెళ్లారని, ఎలాంటి పథకాలు తీసుకువచ్చారని ప్రశ్నించారు. స్వతంత్ర ఎంఎల్ఏ ప్రాథమిక హక్కులను కాలరాయడనికే ఆయన పదవిని వినియోగించు కుంటున్నారు. ఎంఎల్ఏ వేదికపై ఉండగా ఒక మాజీ మంత్రితో పింఛన్ ధ్రువీకరణపత్రాలను అందజేయడానికి ఎవరు అధికారం ఇచ్చారని ప్రశ్నించారు. అనైతిక రాజకీయ విధ్వంసాన్ని ఆపాలంటూ ఎల్జీ తమిళసైకు విన్నవించినట్లు తెలిపారు. కళ్ల ముందే తన హక్కును లాక్కోవడం చూసి స్వతంత్ర ఎంఎల్ఏ ప్రశ్నించారన్నారు. ఈ గలాటా చేయడానికి ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధిని నియమించారా పుదుచ్చేరి ప్రభుత్వ కూటమిలో భాగమైన బిజెపికి మద్దతిస్తున్న స్వతంత్ర ఎంఎల్ఏకు ఈ దుస్థితి ఎదురయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

బేటీ బచావో - బేటీ పడావో

యానాం గిరియంపేట పెరియర్ కామరాజర్ ప్రభుత్వ పాఠశాలలలో హెచ్ఎం దేంగేటి త్రిమూర్తుల అధ్యక్షతన బేటీ బచావో బేటీ పఢావో నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. విద్యార్థులు తల్లిదండ్రులకు వంటల పోటీలు,ముగ్గుల పోటీలు నిర్వహించి పోటీలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు ఆర్ ఏ ఓ మునిస్వామి, విద్యాశాఖ అధికారి పంపన లక్ష్మణ ప్రవీణ్ బహుమతులు ప్రదానం చేశారు.




రవికి అభినందన తెలుపుతున్న ఎంఎల్‌సి పద్మశ్రీ, శేషారెడ్డి

రవికి గౌరవ డాక్టరేట్

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడకి చెందిన ప్రభుత్వ ఉద్యోగి, చేయూత సంస్థ వ్యవస్థాపకుడు మొండి రవి కుమార్ గౌరవ డాక్టరేట్‌కి ఎంపిక అయినట్లు ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్, చేయూత సంస్థ గౌరవ అధ్యక్షులు నల్లమిల్లి శేషారెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ రవికుమార్ దశాబ్ద కాలానికి పైగా ఉద్యోగం చేస్తూ వ్యక్తిగతంగా తన సొంత నిధులతో సమాజానికి అనేక సేవలు చేయడమే కాకుండా చేయూత సంస్థని ఏర్పాటు విబిన్న రంగాలలో దాతల సహాయంతో, తన బృందం ద్వారా సమాజానికి అందించిన పలు రకాల సేవలను గుర్తించి 'సామాజక సేవ రంగంలో' ఏషియన్ వేదిక్ కల్చరల్ యూనివర్సిటీ ఈ నెల 25వ తేదీన కర్ణాటక రాష్ట్రం హోసూర్‌లో గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయనునట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి కర్రి పద్మశ్రీ, ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ లక్ష్మి రాజ్యం, శృతి రెడ్డి, సుగుణ రెడ్డి, నారాయణ, భాస్కర్ రెడ్డి, చేయూత సంస్థ కార్యదర్శి అలీం పలువురు రవికుమార్‌కు అభినందనలు తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ చిట్టిబాబు

ఇంటింటికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి - మామిడికుదురు

అర్హులందరికీ వైసిపి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని పి.గన్నవరం ఎంఎల్ఏ కొండేటి చిట్టిబాబు అన్నారు. పెదపట్నం, నగరం, మొగల కుదురు, గ్రామాలలో జెసిఎస్ కన్వీనర్ జక్కంపూడి అధ్యక్షతన శుక్రవారం గహ సారదులకు, సచివాలయ కన్వీనర్లకు అవగాహన సదస్సులో పాల్గొని ఆయన ప్రసంగించారు. సంక్షేమ పథకాలను అర్హులకు పూర్తి స్థాయిలో అందించేలా సచివాలయ కన్వీ నర్లు, గృహ సారథులు శ్రమించా లన్నారు. కార్యక్రమంలో కొమ్మల రాము, కడి శ్రీనివాస్, కొప్పిశెట్టి హేమ సుందరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి

ప్రజాశక్తి-ముమ్మిడివరం

ముమ్మిడివరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని ముమ్మిడివరం ఎమ్ఎల్ఏ పొన్నాడ సతీష్ కుమార్ అన్నారు. నగర పంచాయతీ పరిదిలోని స్థానిక డాక్టర్ మోకా గణపతి రావు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల కు ప్రభుత్వం అధ్యాపకులను మంజూరు చేస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.ప్రభాకర్ బృందం ఎంఎల్ఏ పొన్నాడను ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. కళాశాలలో విద్యార్థుల తరగతులకు అనుగుణమైన సదుపాయాలు లేనందున, జూనియర్ కళాశాలలో షిఫ్ట్ పద్ధతిలో తరగతులు నిర్వహించుకునే విధంగా ఉన్నతాధికారులు నుండి అనుమతులు మంజూరు చేయించాలని కోరారు. సమస్యలనూ ఎంఎల్ఏ సతీష్ కుమార్ కళాశాల్లో వసతుల కల్పనకు ప్రయత్నిస్తానని హామీనిచ్చారు.

వినియోగదారుల చట్టంపై మ్యాగజైన్ల పంపిణీ

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మిరపకాయల వీధిలోని 4,5 వార్డుల సచివాలయంలో వినియోగదారుల చట్టంపై శుక్రవారం నిర్వహించిన అవగాహన సదస్సులో సంఘం అధ్యక్షులు భళ్ళమూడి సూర్యనారాయణమూర్తి వినియోగదారుల చట్టాలపై మ్యాగజైన్లను పంపిణీ చేశారు. ఎక్స్‌పైరీ డేట్ చూసి మందులు కొనుగోలు చేయాలని, ఐదు కిలోమీటర్ల లోపు గ్యాస్ బండ డెలివరికి అదనపు చార్జీలు ఇవ్వవలసిన అవసరం లేదన్నారు. వినియోగదారులు మోసాలకు గురైతే జిల్లా, రాష్ట్ర కమిషన్ల ద్వారా న్యాయం పొందవచ్చని సూర్యనారాయణమూర్తి వివరించారు. సదస్సులో సచివాలయం కార్యదర్శి డివిఎన్ మూర్తి, సంఘం సభ్యులు కెవివి లక్ష్మి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఉద్యాన తోటల సాగుకు సబ్సిడీ

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

ఎంపి ఎంఐపి ద్వారా ఎవరైనా రైతులు ఉద్యాన తోటలకు డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ ఇరిగేషన్ వేసుకోవాలి అనుకుంటే 5 ఎకరాలు లోపు 90 శాతం సబ్సిడీ, 5 ఎకరాలు పైన 70శాతం సబ్సిడీ, 10 ఎకరాలు ఆ పైనా 50శాతం సబ్సిడీ రైతులకు ఇస్తామని ఉద్యాన శాఖ అధికారి ఎన్. సుజాత తెలిపారు. సామర్లకోట మండలంలో పనసపాడు గ్రామంలో శుక్రవారం ఉద్యాన శాఖ అధికారి సుజాత అధ్యర్యంలో నిర్వహించిన డాక్టర్ వైఎస్సార్ తోటబడి కార్యక్రమంలో భాగంగా మల్లెతోటలో సమగ్ర సస్య రక్షణ గురించి రైతులకు వివరించారు ఉద్యాన శాఖ ద్వారా వేపనూనె, ట్రైకోడేర్మా విరిడి, పాస్ఫోబ్యాక్టీరియా, అజాటో బ్యాక్టీరియా, మైక్రో న్యూట్రాన్స్ మల్టీకె (13-0-45) మొ, ఉత్పత్తులను రైతులకు అందజేశారు. కూరగాయ తోటలు, పందిరి తోటలు వేసుకునే రైతులకు ఒక ఎకరా పొలానికి పందిరి, ట్రెలిస్, మల్చింగ్, విత్తనాలకు సబంధించిన బిల్లు తీసుకుని రైతు భరోసా కేంద్రలలో సమర్పించి నట్లయితే అధికారులు క్షేత్ర సందర్శన చేసిన తరువాత ఒక ఎకరాకు రూ.8000 ఉద్యాన శాఖ ద్వారా సబ్సిడీ అందజేస్తారన్నారు. వివిఎ ఎంవివి రమణ, రైతులు పడాల రాము, పడాల బుచ్చిబాబు, పడాల శేఖర్, దాసు తదితర రైతులు పాల్గొన్నారు.

తక్కువ పెట్టుబడులతో నవధాన్యాల సాగు

ప్రజాశక్తి - పెద్దాపురం

నవధాన్యాల సాగుతో తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించి రైతులు అధికాదాయం పొందవచ్చనినవధాన్యాల సాగు డివిజనల్ ట్రైనర్ గంగరాజు రైతులకు సూచించారు. పెద్దాపురం మండలం తిరుపతి, చెదలాడ గ్రామాలలో శుక్రవారం నవధాన్యాల సాగుపై నిర్వహించిన అవగాహన సదస్సుల్లో వివరించారు. ఖరీఫ్ పంటకు 45 రోజులు ముందు 18 నుంచి 30 అకాల విత్తనా లతో ప్రీ మాన్సూన్ డ్రై షోయింగ్ పద్ధతిలో వెద జల్లుకుని చివరి దుక్కులో లేదా దమ్ములో కలియదున్నాలన్నారు. దీనివల్ల భూముల్లో ఉన్న వానపాములు, సూక్ష్మజీవులు, 50 రకాల సూక్ష్మ పోషకాలు వృద్ధి చెంది భూసారం పెరుగుతుందన్నారు. ఈ సదస్సులలో చదలాడ సర్పంచ్ ఒబిలి శెట్టి పెద్దకాపు, తిరుపతి విఏఏ టి రమాదేవి, చెదలాడ విఏఏ కే ఉదయకుమార్, సెక్రటరీలు బి.ఈశ్వరరావు, భార్గవ, ఎల్ విజయ లక్ష్మి, అప్పలస్వామి, కె.సూర్యలక్ష్మి, బి.సత్యనారాయణ పాల్గొన్నారు .

నాలుగేళ్లలో పాలనలో రాష్ట్రం అధోగతి

ప్రజాశక్తి- కరప

వైసీపీ పరిపాలనలో నాలుగేళ్ల పాలనలో రాష్ట్రం అథోగతి పాలైందని మాజీ ఎంఎల్ఏ పిల్లి అనంతలక్ష్మి సత్తిబాబు అన్నారు. శుక్రవారం నడకుదురు గ్రామంలో ఇంటింటికి మీ అనంతలక్ష్మి, ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాలను టిడిపి రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణమూర్తితో కలిసి ఆమె నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వైసిపి ప్రభుత్వ విధ్వంస, అరాచకాలపై టిడిపి ముద్రించిన కరపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో బుంగ సింహాద్రి గుల్లిపల్లి శ్రీనివాస్ యాసలపు విష్ణు సింగంపల్లి రామకృష్ణ పిల్లి రాముడు వాసంశెట్టి కృష్ణ, బొజ్జ భవాని సాంబశివరావు, పంపన కన్నారావు, రెడ్డి సత్యనారాయణ, గంజా రాంబాబు, పడమటి వీరబాబు, మిరపల ప్రకాష్, మద్దూరి స్వామి తదితరులు పాల్గొన్నారు.

లౌడ్ స్పీకర్లకు పోలీసుల అనుమతి తప్పనిసరి

ప్రజాశక్తి-కొత్తపేట

జాతరలు, పండుగలు, వివాహది శుభకార్యములు, క్రైస్తవ సభలు, సమావేశాల కొరకు లౌడ్ స్పీకర్లు ఉపయోగించే నిర్వాహకులు పోలీసుల అనుమతి పొందాల్సిందే అని సబ్ డివిజనల్ పోలీస్ అధికారి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. లౌడ్ స్పీకర్లు ఉపయోగించేవారు రోజుకు రూ.100 చొప్పున బ్యాంకులోగాని లేదా గుర్తింపు పొందిన మీ సేవ, ఇ సేవ లేదా జిరాక్స్ సెంటర్లలో ముందుగా చలానా చెల్లించి సంబంధిత సబ్ డివిజనలో పోలీసు అధికారి అనుమతి పర్మిషన్ పొందాలన్నారు. లేకపోతే పోలీసులు తీసుకును చర్యలకు బాధ్యుల వుతారన్నారు. అదేవిధంగా జాతరలు, పండుఃగలు, వివాహ శుభ కార్య జరిగే సమయంలో ఏవిధమైన అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే వారిపైన, నిర్వాహకుల పైనా చర్యలు తీసుకుంటా రన్నారు. ముఖ్యంగా ఊరేగిం పుల సమ యంలో యువత మోటారు సైకిళ్ల సైలెన్సర్లను తీసి ఇతరులకు ఆటంకం కలిగించే విధంగా పెద్ద శబ్దములు చేసినా, అటువంటి వాహనములను మోటారు వెహికల్ యాక్టు ప్రకారం స్వాధీనం చేసు కుని వాటిపై చట్టరీత్యా చర్యతీసుకుంటామన్నారు.

పాస్‌పోర్టు పడిపోయినది

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అంబాజీపేట మండలం, వాకలగరువు గ్రామానికి చెందిన లంక వీరాంజనేయులు, తండ్రి: లంక పుల్లయ్య పాస్‌పోర్టు పడిపోయినది. పాస్‌పోర్టు నెం. **E1223337** 27-02-2023వ తేదీన అల్లవరం మండలం దేవగుప్తం గ్రామంలో మా స్నేహితుడు ఇంటి వద్ద నుండి అల్లవరం సెంటర్‌కు జిరాక్స్‌కు వెళ్తున్న సమయంలో మార్గమధ్యలో నా పాస్‌పోర్టు పడిపోయినది. దొరికినవారు ఈక్రింద అడ్రస్‌కు అందజేయగలరు.

లంక వీరాంజనేయులు
తండ్రి: పుల్లయ్య, వాకలగరువు గ్రామం
అంబాజీపేట మండలం
డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్: 9866296023

చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్
(A Government undertaking sponsored by Union Bank of India)
దివాన్‌చెరువు బ్రాంచి, రాజానగరం మండలం, తూర్పుగోదావరి జిల్లా

దివాన్‌చెరువు శాఖ - బంగారు నగల వేలం ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా మా శాఖలో తీసుకున్న ఋణములు ఎన్ని విధములుగా మీకు సమాచారం పంపిననూ దిగువ తెలిపినవారు తమ బాకీలను చెల్లించియుండలేదు. ఋణం చెల్లించవలసిన కాలం గడిచినందున ప్రధాన కార్యాలయం వారి ఉత్తర్వుల మేరకు సదరు బంగారు నగలను **ది. 17-03-2023 శుక్రవారం మ॥ గం॥ 3.00లకు** ఈ దివాన్‌చెరువు శాఖ ఆవరణలో బహిరంగ వేలం వేసి వారి పేరునున్న బకాయిలు జమ కట్టుకొనుటకు నిర్ణయించడమైనది. వేలములో పాల్గొనదలచినవారు ది. 17-03-2023 మ॥ గం॥ 1.00 లోపు రూ. 5,000/- అడ్వాన్సుగా చెల్లించవలయును. ఎట్టి కారణము చూపకనే వేలమును రద్దు చేయుట గాని, వాయిదా వేయుట గాని బ్యాంక్ వారికి పూర్తి అధికారం కలదు. వేలం వేసిన బకాయిలు రద్దు కాని యెడల వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకొని మిగిలిన బకాయిలు వసూలు చేయబడును. మరియు వేలం తదితర ఖర్చులు వారి ఖాతాలకు వ్రాయబడును. ఈదిగువ పేర్కొనబడిన ఖాతాదారులలో ఎవరైనా మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలం వర్తిస్తుంది. నోటీసులు తిరస్కరించిన వారికి పత్రికాముఖంగా చివరిగా తెలియజేయడమైనది.

దివాన్‌చెరువు శాఖ, తూర్పుగోదావరి జిల్లా, వేలం తేది: 17-03-2023 సమయం గం॥ 3.00లకు

క్ర.సం.	అప్పు ఖాతా నెం.	ఋణగ్రహీత పేరు, చిరునామా	నికర తూకం గ్రా॥
1.	716730100063097	తిరుమలశెట్టి సూర్యనారాయణ	20.0
2	716730100066562	తిరుమలశెట్టి సూర్యనారాయణ	5.0

దివాన్‌చెరువు
03-03-2023
బ్రాంచి మేనేజర్
చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్, దివాన్‌చెరువు, ఫోన్:0883-2403220

పురపాలక సంఘం - మండపేట

టెండరు నోటీసు ఆర్.ఓ.సి. నెం. 58/2022-ఇ1, తేది.03-03-2023

ఇ-ప్రొక్యూర్‌మెంట్ షార్ట్ టెండరు నోటీసు

మండపేట పురపాలక సంఘ ఇంజనీరింగ్ విభాగమునకు సంబంధించి 3 పనులకుగాను మున్సిపల్ సాధారణ నిధులతో రూ. 19.75 లక్షలు అంచనా వ్యయంతో ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండరు మండపేట పురపాలక సంఘ కమిషనరు వారిచే ఆన్-లైన్ ద్వారా కోరబడుచున్నవి.

1. షెడ్యూల్ డౌన్ లోడింగ్ ప్రారంభ తేది : ది.03-03-2023
   సమయం : సాయంత్రం గం॥ 05.00ల నుండి
2. పనులకుగాను షెడ్యూల్ డౌన్ లోడింగ్ ముగింపు తేది : ది.09-03-2023
   సమయం : సాయంత్రం గం॥ 04.00ల వరకు
3. మిగిలిన వివరాల కొరకు www.tender.apeprocurement.gov.in నందు చూడగలరు.

సం/- **శ్రీ టి.రామ్‌కుమార్**
కమిషనరు, మండపేట పురపాలక సంఘం

చిర్రయనాంలో స్థల పరిశీలన

ప్రజాశక్తి-కాట్రేనికోన

తీర ప్రాంత గ్రామమైన చిర్రయానాం గ్రామంలో ల్యాండ్ కన్వర్షన్‌కు దరఖాస్తు చేసుకున్న భూమిని అమలాపురం ఆర్‌డిఒ వసంతరాయుడు శుక్రవారం పరిశీలించారు. గ్రామంలోని యుపి స్కూల్‌లో మధ్యాహ్న భోజన పథకం, పాఠశాల రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఆయన వెంట తహశీల్దార్ బండి మత్యుంజయరావు, ఆర్ఐ జి.సత్యవేణి, విఆర్ఒ వెంకటేశ్వర రావు, సచివాలయం సిబ్బంది ఉన్నారు.

మహారాజశ్రీ రాజమహేంద్రవరం గౌరవనీయులైన 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.యస్. నెం. 50/2022

పార్టీలు:
కర్రి మోహన్‌రెడ్డి -వాది
మరియు
ఆరేపు కరుణాప్రియ & వగైరా -ప్రతివాదులు

1. ఆరేపు కరుణాప్రియ, (భర్త) (లేటు) రాజేంద్రప్రసాద్, హిందువు, వయస్సు 46 సం॥లు, డోరు నెం. 86-11-1, తిలక్‌రోడ్డు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా.
2. ఆరేపు యస్.ఆర్.జి.సునీల్ దత్త, (తండ్రి) (లేటు) రాజేంద్రప్రసాద్, హిందువు, వయస్సు 25 సం॥లు, డోరు నెం. 86-11-1, తిలక్‌రోడ్డు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా.
3. ఆరేపు ఫణిశ్రీదత్త, (తండ్రి) (లేటు) రాజేంద్రప్రసాద్, హిందువు, వయస్సు 21 సం॥లు, డోరు నెం. 86-11-1, తిలక్‌రోడ్డు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా.

పై వాది మీపై ది. 21-03-2020వ సం॥రం తేదీన వ్రాయబడిన రిజిష్టర్డు తనఖా దస్తావేజు నెంబరు 2604/2020రు రీత్యా 1వ ప్రతివాదికి భర్త గారున్నూ, 2ల 3 ప్రతివాదులకు తండ్రి గారున్నూ అయిన (లేటు) ఆరేపు రాజేంద్రప్రసాద్ గారు తీసుకున్న బాకీ నిమిత్తము వ్రాయించి ఇచ్చిన పై తనఖా దస్తావేజు రీత్యా రావలసిన బాకీ నిమిత్తము దాఖలు చేసిన పై దావా మీ హాజరు నిమిత్తము పై కోర్టులో ది. 31-03-2023వ సం॥రం తేదీకు వాయిదా అయి వున్నది. కావున మీరు పై కోర్టు ఎదుట **ది. 31-03-2023వ సం॥రం తేదీ ఉదయం గం॥ 10.30 ని॥లకు** స్వయముగా గాని, ప్లీడర్ గారి ద్వారా గాని హాజరై మీ అభ్యంతరములు తెలియపర్చుకోగలరు. లేని యెడల పై దావా మీ పరోక్షమున నిర్ధారింపబడును.

యమ్.ఆర్.సత్యసాయి (రాంబాబు)
పిటిషనర్ తరపున అడ్వకేట్
డోరు నెం.86-11-11/1
వాడ్రేవునగర్, తిలక్‌రోడ్డు
రాజమహేంద్రవరం

మహారాజశ్రీ 1వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
E.A. 76/2021, E.P. 33/2013
O.S. 702/2005

Between:
దిండి సత్యనారాయణ -పిటీషనర్/డిక్రీహోల్డర్మెంట్
AND
శ్రీరామ్ చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ -రెస్పాండెంట్స్/DHR
కరణం సత్యనారాయణ, S/o. అప్పారావు, డో.నెం. 3-125, రాజానగరం, తూ॥గో॥జిల్లా. -రెస్పాండెంట్/JDR

పై నంబరు పిటిషన్‌లో రెస్పాండెంటు/JDR ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 06-3-2023 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు గాని, మీ తరపు వారసులుగా ఈక్రింది షెడ్యూలు ఆస్తికి సంబంధించిన ఏవిధమైన ఆక్షేపణలు ఉన్నయెడల స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

షెడ్యూలు: తూర్పుగోదావరి జిల్లా, రాజమండ్రి జిల్లా-రిజిస్ట్రారు వారి ఆఫీసులో చేరిన రాజమండ్రి రూరల్ కోలమూరు గ్రామపంచాయితీకి చెందిన కోలమూరు శివారు, కొంతమూరు గ్రామ తాలూకు జిరాయితీ మెరక మా దస్తావేజులు నెంబరు 2244/2009, Dt. 29-10-2009, SRO, పిడింగొయ్యి, ఆర్.యస్. నెం. 779/1రు దాఖలా య. 9-10 ట్లు భూమిని లే-అవుట్ చేయించి ది. 15-12-1983 సం॥రం తేదీన కోలమూరు గ్రామపంచాయితీ వారి ఆఫీసులో పి.ఆర్. నెం. 125 రుగా ఎప్రూవ్ కాబడిన లే-అవుట్ ప్లాను దాఖలా ప్లాట్లులో నెం. 5 రు ప్లాటు చ॥గ॥ 500లు స్థలములో దక్షిణం వైపు చ॥గ॥ 200ల్కు, చ॥మీ॥ 167-22 ర్లు ఖాళీ స్థలం యిందుకు హద్దులు.
తూర్పు: లే-అవుట్ ప్లాను దాఖలా అ. 20-0లు వెడల్పు గల రోడ్డు అ. 24-0లు.
దక్షిణం: లే-అవుట్ ప్లాను దాఖలా నెం.8రు ప్లాటు స్థలం అ. 75-0లు. **పడమర:** లే-అవుట్ ప్లాను దాఖలా నెం.6రు ప్లాటు స్థలం అ. 24-0లు. **ఉత్తరం:** యీ నెంబరు దాఖలా యితరుల తాలూకు మిగతా స్థలం అ. 75-0లు.
యీ హద్దుల మధ్య చ॥గ॥ 200ల్కు, చ॥మీ॥ 167-22ర్లు స్థలమున్నూ యిందుల తరుజల పాషాణాది మామూలు యీజిమెంట్ హక్కులతో సహా.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

సూరంపూడి ఎస్.శ్రీనివాస్
సూరంపూడి ఎస్.శ్రీహరి
సూరంపూడి హృతిక్
అడ్వకేట్లు, మంగళవారపుపేట
రాజమండ్రి
రాజమండ్రి 03-3-23 సెల్: 9394448666

గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - తాళ్లరేవు

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి, ఇంట ర్మీడియట్ ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ప్రిన్సిపాల్ పి.పద్మావతి తెలిపారు. ఆన్‌లైన్ లో దరఖాస్తు చేయడానికి ప్రభుత్వం పొందుపరిచిన లింకు ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు ప్రక్రియ ఈనెల 24 వరకు జరుగుతుందని, ఏప్రిల్ 23న ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు.

పాస్‌పోర్టు పోయినది

బుసి రూత్ శ్రీలేఖ అను నాకు విశాఖపట్నం పాస్‌పోర్టు కార్యాలయం అధికారులు ది. 18-3-2022న **V7819099** నెంబరు గల పాస్‌పోర్టు మంజూరు చేసినారు. సదరు పాస్‌పోర్టు జిరాక్సు కాపీలు తీయించుకునేందుకు వెళ్ళుచుండగా రాజమండ్రి ప్రకాశం నగర్‌లో గల ఆర్.కె. స్టడీ సెంటర్ దగ్గర నా పాస్‌పోర్టు పోయినది. గాన, నా పాస్‌పోర్టు ఎవరికైన దొరికిన ఎడల ఈక్రింది చిరునామాకు అందించగలరని కోరుతున్నాను.

బుసి రూత్ శ్రీలేఖ, D/o. ఆనందకిషోర్ బుసి
డో.నెం. 23-19-40, లలితనగర్ 2వ వీధి,
వినాయకుడి గుడి దగ్గర, రాజమండ్రి అర్బన్
తూ॥గో॥జిల్లా, సెల్: 9885700768

పోయినవి

యిందుమూలంగా యావన్మందికి తెలియ చేయునది ఏమనగా తుని టౌన్‌లో ఉన్న శ్రీ దత్త మెడికల్ ఏజెన్సీ అనే పేరుతో మెడికల్ షాప్ నడుపుతూ కోవిడ్ కారణంచేత సదరు ఫర్మ్‌ను క్లోజ్ చేసి కొత్తగా శ్రీ దత్త సాయి మెడికల్ ఏజెన్సీ పేరుతో వేరే ఫర్మ్‌ను ఓపెన్ చేసి పాత ఫర్మ్ తాలుకు అకౌంట్స్, లైసెన్స్, SBI 'ఉన్న ఎకౌంటు క్లోజ్ చేసి కొత్త ఫర్మ్‌కు పెట్టుబడి నిమిత్తం 18-01-2023వ తేదిన మా షాప్ నుండి నా తాలుకు సంతకాలు ఉన్న ఖాళీ స్టాంప్ పేపర్స్, ఖాళీ ప్రామిసరీ నోట్లు, పాత ఫర్మ్ అనగా శ్రీ దత్త మెడికల్ ఏజెన్సీ పేరుతో నా సంతకాలుతో ఉన్న 452852 నుండి 452899 నెంబర్లు గల చెక్కు బుక్, LIC బాండు పేపర్స్‌ను తీసుకొని ప్రైవేటు ఫైనాన్సు కంపెనీకి వెళుతుంటే పై వాటిని భద్రపరచిన బ్యాగ్‌తో పాటు పై తెలిపిన డాక్యుమెంట్స్ పోయినవి. వాటిని వెతికి కనిపించక పోయేసరికి బ్యాంకు వారికి మరియు పోలీస్ వారికి ఫైనాన్సు కంపెనీకి తెలియపరిచియున్నాను.

కావున పై డాక్యుమెంట్స్ ఎవ్వరికైనా దొరికిన లేదా పలానా వాళ్ళ దగ్గర ఉన్నాయని తెలియ పరచిన యెడల వారికి తగిన బహుమతి ఇవ్వబడునని ఇందుమూలంగా తెలియ చేయడమైనది.

తాటిపర్తి శివ
S/o. సరస్వతి రావు, డో.నెం.1-80,
అద్దరిపేట గ్రామం, తొండంగి మండలం,
కాకినాడ జిల్లా. సెల్: 95057 57776

ప్రకటన
మహారాజశ్రీ పెద్దాపురం 7వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
G.W.O.P.No. 10/2023

బిట్వీన్:
చిట్టూరి వరలక్ష్మి ...పిటీషనరు
(In the matter of Chitturi Jyothi Deepak)
AND
నిల్ ...రెస్పాండెంట్సు

పై నెంబరు పిటీషనులో మైనరు అయిన చిట్టూరి జ్యోతి దీపక్ తాలూకు ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్థిలో అతనికి గల అనిర్థిష్టం 1/2వ వంతు వాటా ఆస్థిని మైనరు యొక్క ఎడ్యుకేషన్ ఖర్చుల నిమిత్తం క్రియ పర్చుటకు గార్డియన్ తల్లి అయిన పిటీషనరుకు పర్మిషన్ ఇప్పించమని పై కోర్టులో పిటీషను దాఖలు చేసినందున ఎవరికైనా ఏమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల పై కోర్టు వారి ఎదుట **ది.23-03-2023న ఉదయం గం॥10:30 ని॥ల లగాయితు తెలియపరచుకోవలెను.** లేని ఎడల ఎవరికీ ఏ విధమైన ఆక్షేపణలు లేనట్లుగా భావించి తదుపరి చర్య తీసుకొనబడును.

షెడ్యూలు

తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, పెద్దాపురం మండలం, పెద్దాపురం సబు రిజిస్ట్రారులో చేరిన కట్టమూరు గ్రామ పంచాయితీ, కట్టమూరు గ్రామం తాలూకు జిరాయితీ పల్లం ఆర్.ఎస్.నెం.373లో పూరా య.6-18 సెంట్లులో య.0-50 సెంట్లు దర్మిలా సబ్ డివిజన్ కాబడిన ఆర్.ఎస్.నెం.373/6లో పూరా య.0-57 సెంట్లులో య.0-50 సెంట్లు 0-202 హె॥కు హద్దులు:
తూర్పు: బొడ్డా సత్యం గారి భూమి.
దక్షిణం: పులి సీతయ్య గారి భూమి.
పడమర: ముక్కు కొండయ్య గారి భూమి.
ఉత్తరం: పురంశెట్టి కృష్ణమ్మ గారి భూమి.

సాదే నరసింహారావు,
పిటీషనరు తరుపు న్యాయవాది,
డో.నెం.2-8-11/డి/4ఎ, గోకులం లేఅవుట్,
శ్రీప్రకాశ్ స్కూలు ప్రక్కన, రామారావుపేట,
పెద్దాపురం. సెల్: 98850 84194

In The Court Of The Prl. Senior Civil Judge, Eluru
F.D.I.A.No. 1350/2018
O.S.No. 377/2015

Between:
Annamreddy Visvanadham ***...Petitioner /Plaintiff***
AND
Nakka Paul Krupavarama (Died) and Others ***...Respondents /Defendants***

TO:
1) Sri Nakka Anuradha, W/o. Late Nakka Paul Krupavaram, Hindu, Female, Aged about 57 Years, Properties, R/o. D.No.46-15-29/A, Danavaipeta, Rajahmundry City, E.G.Dist, Rajahmundry JCJC.
3) Nakka Spandana, D/o. Late Nakka Paul Krupavaram, Hindu, Female, Aged about 39 Years, Properties, R/o. D.No.46-15-29/A, Danavaipeta, Rajahmundry City, E.G.Dist, Rajahmundry JCJC.
4) Nakka Kalpana, D/o. Late Nakka Paul Krupavaram, Hindu, Female, Aged about 37 Years, Properties, R/o. D.No.46-15-29/A, Danavaipeta, Rajahmundry City, E.G.Dist, Rajahmundry JCJC.
5) Nakka Sindhuri, D/o. Late Nakka Paul Krupavaram, Hindu, Female, Aged about 32 Years, Properties, R/o. D.No.46-15-29/A, Danavaipeta, Rajahmundry City, E.G.Dist, Rajahmundry JCJC.
6) Nakka Vamsi Krishna, S/o. Late Nakka Paul Krupavaram, Hindu, Female, Aged about 31 Years, Properties, R/o. D.No.46-15-29/A, Danavaipeta, Rajahmundry City, E.G.Dist, Rajahmundry JCJC.

కోర్టు ప్రకటన

పై నెంబరు గల ఫైనల్ డిక్రీలో రెస్పాండెంట్సు 2 టు రెస్పాండెంట్సు 6లకు ఎన్నిసార్లు కోర్టు సమన్లు పంపినా పుచ్చుకొనకర కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు నోటీసులు అమలు నిమిత్తం పేపరు పబ్లికేషన్‌కు ఆర్డరు వేసినారు. కావున పై వారికి ఏమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల పై కోర్టు వారి ఎదుట **ది.20-03-2023వ తేదీ ఉదయం గం॥ 10:30 ని॥లకు హాజరు కావలెను.** లేనిచో మీ పరోక్షమున తీర్పు చెప్పబడును.

ఏలూరు, 27-2-23.
నెక్కరగంటి నరసింహారావు
అడ్వకేట్, ఏలూరు.